హైటెక్స్ ఎగ్జిబిషన్‌లో పుట్టపాక వస్త్ర ప్రదర్శన

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

హైదరాబాదులోని హైటెక్ ప్రాంగణంలో శనివారం ఫిక్కీ సంస్థ నిర్వహించిన చేతివృత్తుల కళాకారుల ఎగ్జిబిషన్ లో మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన నేతన్నలు తెలియా రుమాల్ వస్త్రాన్ని ప్రదర్శించారు.తేలియా రుమాలు ప్రాముఖ్యత, తేలియా రుమాలు మగ్గంపై ఏవిధంగా నేస్తారని నగర మేయర్ విజయలక్ష్మి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఎగ్జిబిషన్లో పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్,సామల విజయలక్ష్మి,గజం పుష్పలత,గజం స్వప్న,గజం శ్రవణ్ కుమార్,సామల దినేష్,రేలగడ్డ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 23 జులై 2023

నేరేడుచర్ల సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పరమేశ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పి.పరమేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో జిల్లాలోని చింతలపాలెం,నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా ప్రస్తుతం పెదవూర ఎస్సైగా బదిలీపై నేరేడుచర్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ప్రజాప్రతినిధులందరూ శాంతి భద్రతలకు సహకరించాలన్నారు.ముఖ్యంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు.యువత చెడుమార్గంలో ప్రయాణించకుండా జూదం, అక్రమ మద్యం, గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ నవీన్‌కుమార్ బదిలీపై సూర్యాపేట ట్రాఫిక్‌కు వెళ్లారు.

దొంతం కళమ్మకు నివాళులర్పించిన నంద్యాల, ముదిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దుప్పలపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దొంతం సంపత్‌రెడ్డి సతీమణి కళమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలో కళమ్మ మృతదేవానికి సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, ఎండీ.సలీం, వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీనియర్ నాయకులు భీమగాని శ్రీనివాస్, దొంగరి వెంకన్న, భీమగాని గణేష్, సోమనబోయిన వెంకన్న, మధుసూదన్, గోవర్ధన్, మైల సైదులు, బ్రహ్మచారి, శంకరయ్య, యాదగిరి రెడ్డి, బిక్షం, నరేష్, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా రూపకల్పనలో బూతు లెవల్ ఆఫీసర్ల పాత్ర కీలకం

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ ఆఫీసర్ల పాత్ర కీలకమని, ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శనివారం భువనగిరి మండలానికి సంబంధించి బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లకు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో హాజరై మాట్లాడారు.ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ అధికారుల పాత్ర చాలా కీలకమని, బూత్ లెవల్ ఆఫీసర్లు 6,7,8 ఫారములపై, బి.ఎల్.ఓ. యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని, వంద శాతం ఓటరు నమోదు చేయాలని, డూప్లికేట్ ఓటర్లు ఉండొద్దని, క్రాస్ చెక్ చేసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వేలో ఫారమ్ 6,7,8 లలో కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, సవరణలు, నియోజక వర్గ మార్పులపై పరిశీలించి ఓటరు వివరాలు యాప్ లో పక్కాగా నమోదు చేయాలని, రెండవ విడుత ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమాన్ని పకడ్బందీగా రూపొందించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్ రెడ్డి, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

- రోడ్డును తవ్వేశారు
- లోపించిన సాంకేతిక పరిజ్ఞానం
- గుంతల రోడ్డుతో వాహనదారుల అవస్థలు
- కనిపించని నిర్మాణ పనుల హెచ్చరిక సూచికలు
- కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసాం
- సహాయ ఇంజనీర్ సంతోష్



ఇదేం విస్తరణ...

నార్కట్ పల్లి పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని రోడ్డు విస్తరణ జరుగుతుందని , విద్యుద్దీపాల కాంతులతో ప్రకాశిస్తూ నార్కట్ పల్లి పట్టణం హైదరాబాద్ రోడ్డు బైపాస్ నుంచి కామినేని వరకు వెలిగిపోతుందని ఆశించిన పట్టణ ప్రజలకు విస్తరణ పనులు అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొత్త చిక్కుల్ని తెచ్చిపెట్టింది. విస్తరణ పనులు చేసే ముందు రోడ్డు కు ఇరువైపులా ఉన్న పాత కట్టడాలు, విద్యుత్ స్తంభాలు, చెట్లను తొలగించడం. రోడ్డు విస్తరణ కావాల్సిన 50 ఫీట్ల దూరాన్ని మార్కింగ్ చేసుకోవడంవంటివి చేయాల్సి ఉంటుంది. పాత రోడ్డును ఒకవైపు తవ్వి రోడ్డును ఏర్పాటు చేస్తూ మరోవైపు పాత రోడ్డులో వాహన రాకపోకలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. కానీ దీనికి భిన్నంగా ముందస్తుగా పాత రోడ్డును తోవ్వేశారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



నవతెలంగాణ -నార్కట్‌పల్లి

పాత జాతీయ రహదారి-9 నార్కట్‌పల్లి పట్టణంలోని రోడ్డు విస్తరణ కోసం రూ. 22 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపారు. రూ.16 కోట్లతో నిర్మాణ పనులు మంజూరై ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది ఏప్రిల్ 20 న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. మే 28న పనులు ప్రారంభించారు.

గుంతల రోడ్డుతో వాహనదారుల కులవస్థలు

వర్షాకాలం కావడంతో రోడ్డు కాస్త ఫిట్ లోతు గుంతలు ఏ ం ్ ప డి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. నిత్యం వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనాల టైర్లు పగిలి ధ్వంసమవుతున్న సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి.

లోపించిన సాంకేతిక పరిజ్ఞానం

16 కోట్లతో పాత జాతీయ రహదారి-9ని రోడ్డు మధ్యలో నుంచి 50 ఫీట్ల దూరంతో బటర్‌ఫ్లై విద్యుద్దీపాలతో నిర్మాణం జరిగే విధంగా ప్రణాళిక రూపొందించారు. పనులు ప్రారంభమై రెండు నెలలు అవుతున్నప్పటికీ సాంకేతిక పరిజ్ఞానంతో పనులు చేస్తున్న దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు. పాత రోడ్డుకు ఇరువైపులా తవ్విన తర్వాత కంకరను నింపడం, రోలింగ్ చేయడం లాంటి చేసుకుంటూ నాణ్యమైన రహదారులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అవేమి పట్టని కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి తీసిన నల్లని మట్టిని విస్తరణ జరుగుతున్న ప్రదేశంలో వేసి క్రేన్లతో సరిచేస్తున్నారు. నూతన మట్టితో నింపాల్సిన అవసరం ఉండగా తూతూ మంత్రంగా నిర్మాణ పనులు చేయడానికి సంసిద్ధమవుతున్నారు.

కనిపించని హెచ్చరిక సూచికలు

రహదారి విస్తరణ పనులు చేపడుతున్నప్పుడు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఆర్అండ్‌బీ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ అవేమీ పట్టకుండా పనులు మొదలుపెట్టారు. జాతీయ రహదారి హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే మార్గమధ్యంలో నార్కట్ పల్లి పట్టణం ఉండడంతో పట్టణానికి ఇరువైపుల విద్యాసంస్థలలో, చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు, పరిశ్రమల్లో కార్మికుల కుటుంబ సభ్యులు ఆర్టీసీ బస్సులు రాకపోక జరుగుతుంటాయి. కొత్త ప్రదేశం నుంచి వచ్చిన వారికి విస్తరణ సమాచారం తెల్వక ప్రయాణించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.

లోపించిన అధికారుల పర్యవేక్షణ

రూ.16 కోట్లతో ప్రారంభించిన విస్తరణ పనులకు ఆర్అండబీ ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఉండగా అవేమీ పట్టించుకోవడంతో కాంట్రాక్టర్ తమకు ఇష్టం వచ్చిన తరహాలో రోడ్డును తవ్వేయడం అదే మట్టిని రోడ్డుకు ఇరువైపులా వేసి సరి చేస్తున్నాడు. రోడ్డును తోవేటప్పుడు దుమ్ము లేవకుండా నీటినితో తడపాల్సి ఉండగా అదేమీచేయక పోవడంతో దుమ్ము ధూళితో వాహన దారులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా చెట్లను నరకడం, రోడ్డు వెంబడి ఉన్న కట్టడాలు తొలగించ డంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసాం.
సహాయ ఇంజనీర్ సంతోష్



రోడ్డు విస్తరణ పనులు ఇష్టం వచ్చినట్టుగా అస్తవ్యస్తం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశాం.రహదారి విస్తరణ పనులు నాణ్యమైనవిగా చేసే విధంగా చర్యలు తీసుకుంటాం

విస్తరణ పనుల తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం
స్థానికులు కొత్త కొండ మహేష్



పట్టణంలో రహదారి విస్తరణ పనులు సాంకేతిక పరిజ్ఞానంతో, అ ది. కా ం ్ ల పర్యవేక్షణలో జరగ కుండా కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్టుగా వ్యవహ రిస్తుం డడంతో దుమ్ము , ధూళి , రోడ్డుపై గుంతలతో, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇకనైనా అధికారులు స్పందించి అధికారుల పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యతతో రహదారి విస్తరణ పనులు చేయాలి.

కోర్టు కేసుతో..
ఆగిన రోడ్డు నిర్మాణపనులు

- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు
- పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఇందిరా సెంటర్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు సుమారు కిలోమీటర్ వరకు ప్రధాన రహదారి పనులు కోర్టులో కేసు వేయడంతో నిలిచిపోయాయి.రెండేండ్లకు పైగా కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండడంతో నిర్మాణపనులు పూర్తిగా ఆగిపోయాయి.దీంతో పట్టణంలోని ప్రజల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది.మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఇదే రహదారి వెంట వస్తున్న పైప్‌లైన్ నిర్మాణం కోసం ముందు కేటాయించిన డబ్బులు కంటే అధికశాతం పెంచి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపణలతో కోర్టులో కేసు వేశారు.పైపులైన్ నిర్మాణపనులు పూర్తి చేయకుండా రోడ్డు వేసే పరిస్థితి లేదు.అందువల్ల అటు పైపులైను నిర్మాణ పని.. ఇటు రోడ్డు నిర్మాణ పని రెండు కూడా కోర్టు కేసులతో ఆగిపోయాయి.ఈ రహదారి వెంట రోజుకు చిన్న పెద్దవి కలిపి నాలుగు నుండి ఐదువేల వాహనాల వరకు వచ్చి పోతుంటాయి.వాటికి తోడు ఆర్టీసీ బస్సులు ,మట్టపల్లి వద్ద ఉన్న ఎన్‌సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల వాహనాలు మఠంపల్లి వద్ద ఉన్న సాగర్‌సిమెంట్ ఫ్యాక్టరీ వాహనాలు గ్రేగోల్డ్ సిమెంట్ ఫ్యాక్టరీ వాహనాలు మట్టపల్లి దేవస్థానానికి వచ్చిపోయే ప్రయాణికుల వాహనాలు అంతేకాకుండా ప్రతినిత్యం హుజూర్‌నగర్ మండలపరిధిలో నుండి వచ్చే గ్రామాల వాహనాలు



మఠంపల్లి,మేళ్లచెర్వు మండలాల నుండి వివిధ పనులపై హుజూర్‌నగర్‌కు వచ్చే వారి వాహనాలు ప్రయాణం చేయాల్సి ఉంటుంది వీరంతా ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలన్నట్లయితే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఒక్కోసారి వాహనాలు బ్యాలెన్స్ తప్పి రోడ్డుపై ఉన్న గుంతలలో పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి.దీంతో నిత్యం ఈ రోడ్డుపై ఏర్పడ గుంతల వల్ల ఏదో ఒకచోట వాహనాలు ఆగిపోవడం లేదా ఈ రోడ్డు వెంట ధాన్యం లోడ్లతో వెళ్లే ట్రాక్టర్ల బ స్తా ల ం కూలి ఆగిపోవడం తరచుగా జరుగుతూ ఉన్నది.ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ ఇటు అధికారులుకానీ,ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదు.పైగా ఒకరిపై మరొకరు ఆరోపణలుచేసుకుంటూ కాలమెళ్లబుచ్చుతున్నారు.రోడ్డు నిర్మాణం పట్ల సరైన శ్రద్ధ వహించడం లేదని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.పట్టణంలో ప్రధాన రహదారి కావడం కోదాడ మిర్యాలగూడ మట్టపల్లి మఠంపల్లి ఇంకా అనేక పరిసర గ్రామాలకు ఆర్టీసీ బస్సు లు ఇదే రహదారిపై నుండి చిన్న పెద్ద వాహనాలు ప్రయాణించవలసి ఉంటుంది ఈ రోడ్డు మొత్తం 75% పైగా దెబ్బతిని ఉంది దీని మీద ప్రయాణం చేయాలన్నట్లయితే వాహనదారుల కు నరకం కనిపిస్తుంది మరోవైపు పోలీసులు పక్క రోడ్డు నుండి ప్రయాణం చేద్దామంటే మీరు రాంగ్‌రూట్‌లో వస్తున్నారని ఫైన్లు, చలానాలు రాస్తున్నారు.దీనివల్ల కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా రాజకీయపరంగా కాకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డు వెంట ఉన్న పైపులై న్ నిర్మాణంపై కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు వేసిన కేసును ఉపసంహరించుకోవాలని పట్టణప్రజలు కోరుతున్నారు.

'ఎన్‌ఎస్‌యూఐలో చేరండి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్‌ఎస్‌యూఐలో చేరండి భావి భారత నిర్మాతలు కండి.. అని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంఏ. అరిఫ్ కోరారు. శనివారం స్థానిక రాజీవ్ భవన్‌లో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ విద్యార్థులను పటించుకోవటం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుపవత్ హరిప్రసాద్, నాయకులు ఇంద్ర, ధనవత్ శివనాయక్, రాము, నితిన్‌నాయక్, పవన్, శుభాష్, శివజదవ్, అజామ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తాటి, ఈత, ఖర్జూర వనాలను విరివిగా పెంచాలి

- రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్



నవతెలంగాణ-చౌటుప్పల్

వృత్తి పరిరక్షణ కోసం తాటి, ఈత, ఖర్జూర చెట్లను విరివిగా పెంచాలని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని ఈత వనాన్ని ఆయన సందర్శించి, పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో చేపట్టబోయే తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈత, ఖర్జూర మొక్కలను నాటాలని సొసైటీ సభ్యులను ఆదేశించారు. ఈత వనానికి రోడ్డు సౌకర్యంతోపాటు చుట్టూ ఫెన్సింగ్ చేయిస్తానని స్థానిక సొసైటీ సభ్యులకు హామీ ఇచ్చారు. సొసైటీ స్థలాన్ని కాపాడాలని కోరుతూ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు పల్లె మల్లయ్యగౌడ్, కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్యగౌడ్, యాదయ్యగౌడ్, పొట్ట శ్రీను, కంచర్ల జంగయ్య, పల్లె మధుకృష్ణ, అంతటి ప్రవీణ్‌కుమార్, పల్లె శివ, బొడిగె సైదులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మండల ప్రత్యేక అధికారి దయానందరాణి

నవతెలంగాణ-కోదాడరూరల్



మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల, గ్రామ స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి దయానందరాణి అన్నారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ మండల పంచాయతీ అధికారి, ఇంజనీరింగ్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిసిబ్బందికి, ఫీల్డ్‌అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.చెరువు కట్టల భద్రతను పరిశీలించాలన్నారు. పరిస్థితులను బట్టి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశించారు. శనివారం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలన్నారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం మండలంలోని చందుపట్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయాల కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పాటు స్థానిక నాయకులు ఉన్నారు

కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమం

- కన్వీనర్ కర్నాటి మల్లేషం

నవతెలంగాణ-చండూర్



కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తేరటుపల్లి మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలం తెలిపారు. గట్టుప్పల పుట్టపాక మధ్యలో నిర్మించ తలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా తేరటుపల్లి గ్రామ ప్రజలలో చైతన్య పరచడానికి అఖిలపక్ష ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేషం ఆధ్వర్యంలో రైతులు, వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. పచ్చని పల్లెల్లో కాలుష్య కారక కంపెనీల నిర్మాణం వల్ల నీరు, భూమి, గాలి కాలుష్యం ఏర్పడి ప్రజలతో పాటు జీవప్రాణులకు, పకృతికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. తప్పుడు పత్రాలతో అనుమతి తెచ్చుకున్న ఫార్మా కంపెనీ అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చండూర్ మండల రైతు సహకార సంఘం డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు,కుల వృత్తులకు తీవ్ర నష్టం కలిగించి ఉపాధి లేకుండా చేసే ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, వల్లూరి శ్రీశైలం, సీపీఐ(ఎం) నాయకులు బొట్ట శివకుమార్, గుర్రం కొండయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

వికలాంగులకు పింఛన్ పెంచుతూ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దివ్యాంగుల పింఛన్లను రూ.3,016 నుండి 4,016 చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన పెన్షన్ జూలై నెల నుండి అమలు చేయనున్నట్లు జీవోలో పేర్కొంది. దీంతో జిల్లాలో ఉన్న వికలాంగులకు లబ్ధి చేకూరనుంది.

'పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి'

మిర్యాలగూడ : పట్టణంలోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నూతన పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌ను కలిసి తులసి మొక్కను అందజేశారు. మున్సిపల్ పరంగా జరుగుతున్న అవకతవకలను వివరించారు. పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులను మొదలు పెట్టి అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో కోతుల బెడద, కుక్కల బెడద సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, రవినాయక్, రుణాల్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, నాగలక్ష్మి, గుంజ చంద్రకళ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారిని పెర్మనెంట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 17వ రోజు కొనసాగింది. ఈ సమ్మె శిబిరానికి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. గతంలో అనేక పోరాటాల ఫలితంగా రూ.8,500 వేతనం నిర్ణయించిందని గుర్తు చేశారు. దీంతోపాటు మల్టీపర్పస్ వర్కర్ విధానమనే పద్ధతిని తీసుకొచ్చి అనేకమంది కార్మికులను పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. తక్షణమే మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కార్మికులను కేటగిరీల వారీగా గుర్తించి అర్హత కలిగిన బిల్ కలెక్టర్, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికులను తీసుకువచ్చి పనిచేపిస్తూ కార్మికుల మధ్యన చిచ్చు పెట్టవద్దని, ఇలాంటి వాటిని సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎర్రజెండా వారి వెన్నంటి ఉంటుందని, ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు పిలిపించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి గ్రామాలలో సీజనల్ వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పీరయ్య, వెంకటమ్మ ప్రమీల, బుజ్జమ్మ, మర్తమ్మ, వజ్రమ్మ, సైదమ్మ, జానమ్మ, హుస్సేన్, మహేందర్, శ్రీనివాస్‌చారి, బిక్షం, సాయిలు, నర్సింహ, మైసయ్య, శివ, రాజు, శాంతాబాబు, శేషగిరిరావు, లచ్చయ్య, ఆనందం, పరశురాములు, వెంకన్న, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తిలో...


చండూర్‌లో...


దామరచర్లలో...

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

చండూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, ఐఎన్‌టీయూసీ నాయకులు రఫీ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాంపల్లి శంకర్, నారపాక యాదయ్య, లక్ష్మణ్, కృష్ణయ్య వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో...

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికులకు 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎరకల నాగరాజు, ఏకుల మత్తయ్య, రేకుల పుష్పమ్మ ,బాలయ్య, సైదమ్మ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికులకు కాళ్ళు కడిగి మద్దతు

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్మికుల పాదాలను కడిగి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎండీ. కుతుబుద్దీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆప్ పార్టీ నాయకులు, కీర్తి, అశోక్, సైదులు, మస్తాన్, వరప్రసాద్, నాగేందర్ నాయక్, కార్మిక నాయకులు, శ్రీరాములు, సైదులు, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ట శివకుమార్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పోలేపల్లి రాములు, ఊరి పక్క వెంకటయ్య ఒంపు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడలో...

కేతేపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, గార్లపాటి సుధీర్‌రెడ్డి, బయ్య ముత్తయ్యయాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగన్నాధం, కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పి నిందితులను శిక్షించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పి దోషులను శిక్షించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మణిపూర్‌లో ఆదివాసీ గిరిజన మహిళలను కొంతమంది దుండగులు నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన ఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ సెంటర్ వద్ద నిరసన ప్రదర్శనలో రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కొన్ని దశాబ్దాల క్రితం దేశంలో జరిగిన అనాగరిక చర్యలు, ప్రస్తుత సమాజంలో మళ్లీ పునరావృతం కావడం సిగ్గుచేటని, ఇలాంటి సంఘటనలు భారతదేశ కీర్తి ప్రతిష్టలను దిగ దార్చుతున్నాయని తక్షణమే ప్రధానమంత్రి, రాష్ట్రపతి స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను నివారించి, తక్షణమే శాంతిని పునరుద్ధరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షురాలు బీ.అరుణ మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజురోజుకు అల్లర్లు పెరిగిపోతున్నాయని, దేశంలో స్త్రీలకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భిక్షపతి, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ , ఎస్ డబ్ల్యు ఎఫ్ జిల్లా నాయకులు చంద్రమౌళి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు నర్రా శేఖర్‌రెడ్డి, సిహెచ్.అరుణ, గేర నర్సింహ, రమాదేవి, సరళ, వరలక్ష్మి, శ్యాంకుమార్, ఎరనాగుల సైదులు, జానకి, మురళయ్య, సాగర్‌రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో...

మణిపూర్‌లో స్త్రీలపై జరిగిన దాడిని ఖండిస్తూ క్లాక్ టవర్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యానర్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కొండేటి మురళి, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కత్తుల రవన్న, శ్రీధర్, సురేష్, నరేష్, భాస్కర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో..

నకిరేకల్ : మణిపూర్‌లో జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా టీఎస్ యూటీఎఫ్ నకిరేకల్ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయం నుంచి ర్యాలీగా మొదలై ప్రధాన కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక లైంగిక దాడి చేసి, హత్య చేయడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేటి పాలకులు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి ఎస్.శేఖర్‌రెడ్డి, టాప్రా జిల్లా నాయకులు వై.కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి వై.మదుసుధన్‌రెడ్డి, ఎం.మురళయ్య, ఎన్.సరళ, బి.శ్రీలత, టి.నర్సింహమూర్తి, కే.శ్రీనివాస్, పీ.తిరుమలయ్య, బీ.వేణుగోపాల్, ఎండీ.రఫీ, ఆర్.రఘు, వీ.శ్రీనివాస్, ఏ.శంకర్, ఎల్.నగేష్, ఆర్.రాకేష్, జీ.శంకరయ్య, పీ.జయసాగర్, ఉపేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కే.నవీన్‌రెడ్డి, బీ.శ్యామ్, కే.రవి కుమార్, చక్రపాణి పాల్గొన్నారు.



నకిరేకల్‌లో..

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదు
ఐద్వా అధ్వర్యంలో నకిరేకల్‌లో నిరసన

మణిపూర్‌లో ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామనీ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతీ అన్నారు. శనివారం పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి చనబోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బౌరోజు ఇందిరా, పన్నాల శశికళ, లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ మణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మణిపూర్‌లో కుకీ జాతికి చెందిన మహిళలని తుపాకులతో బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి, నగ్నంగా వీధులలో తిప్పుతూ గ్యాంగ్ రేప్ చేసిన దుండగులను ఉరి తీయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్ చేసింది. మణిపూర్ ఘటనకు నిరసనగా శనివారం ఐద్వా నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల అధ్యక్షురాలు ఎస్ కే. సైదా బేగం, ప్రధాన కార్యదర్శి కోరే లలిత, కవిత, సునీత, రోజా, రాణి, చెన్నమ్మ, సుమలత, చంద్రకళ, వైష్ణవి, తస్లీమా, మహమ్మద్ షాకేర, ఫర్హానా, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిలో..

మిర్యాలగూడ : మణిపూర్‌లో జరిగిన సంఘటనకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ జరిగిన గిరిజన ఆదివాసి మహిళల అత్యాచార సంఘటన సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ సెక్రటరీ నీలకంఠం, సైదా నాయక్ ధరావత్, మాల మహానాడు విద్యార్థి సంఘ నాయకులు సురేష, ప్రవీణ్ పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ యాదమ్మ మృతికి పలువురి నివాళులు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మాజీ జెడ్పీటీసీ, యూటీఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి పందిరి యాదమ్మ మృతికి వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. అనారోగ్యంతో మృతి చెందిన యాదమ్మ మృతదేహానికి శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, ఒంటె పాక కృష్ణ ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

పందిరి యాదమ్మ మృతదేహానికి టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంతాపాన్ని ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సానుభూతి తెలిపిన వారిలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, ఎన్.శేఖర్‌రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ నాయకులు వై.మదుసుధన్‌రెడ్డి, టీ.నర్సింహమూర్తి, కే.శ్రీనివాస్, పీ.తిరుమలయ్య, వీ.శ్రీనివాస్, ఎల్.నగేష్, బీ.వేణుగోపాల్, ఎన్.సరళ, బీ.శ్రీలత ఉన్నారు.

ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో...



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాజీ జెడ్పీటీసీ పందిరి యాదమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, వేదాసు శ్రీధర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు భద్రత కరువు

- జరుగుతున్న అఘాయిత్యాలపై సర్వే నిర్వహించాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు భద్రత కరువైందని, పెరుగుతున్న ధరలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నిరుద్యోగం ఉపాధి సమస్యలపై అవగాహన కోసం రానున్న రోజుల్లో సర్వే కార్యక్రమాలు నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. శనివారం దొడ్డి కొమరయ్య భవనంలో నల్లగొండ పట్టణ కమిటీ సమావేశం కుంభం లక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలపై రోజు ఏదో ఒక మూల దాడులు దౌర్జన్యాలు, అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుండి జరగబోయే ఐద్వా సర్వేలకు నల్లగొండ పట్టణంలోని మహిళలంతా సహకరించాలని కోరారు. పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని, పొదుపు సంఘాల మహిళలు చనిపోతే వారు తీసుకున్న లోన్ మాఫీ చేయాలని, అభయహస్తం మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేల అనంతరం జిపుజాతలు, ఎంపీడీవో ఆఫీసులో ముందు ధర్నాలు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టకుంటే ఐద్వా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు బోల్లేపెల్లి మంజుల, ప్రసన్న నుస్రత్ ఉన్నిస్స, పుష్ప లత పాల్గొన్నారు.



భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం తవక్లపూర్‌లో కెనాల్ క్రింద ముప్పునకు గురైన 21 మంది భూ నిర్వాసితులకు రూ.80లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ముంపునకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంత్‌రావు, బొడ్డుపల్లకృష్ణ, జెపాల్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను సాధించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు పోలేబోయిన గోపయ్య 13 వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోపయ్య రావులపెంట గ్రామానికి 5 పర్యాయాలు సర్పంచిగా ఎన్నికై గ్రామానికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన సతీమణి కూడా గోపయ్య అడుగుజాడల్లోనే నడుచుకుంటూ 1 పర్యాయం సర్పంచిగా ఎన్నికై గ్రామానికి కృషి చేశారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) తాలుకా నాయకుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా ఆనాడు జరిగిన అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పనిచేస్తూ అనేక ఒడిదొడుకులు ఎదురైనా కడవరకు ఎర్రజెండా నీడలోనే పనిచేశారని చెప్పారు. అలాంటి నాయకులను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పాండు, లక్ష్మీనారాయణ, వెంకటొరెడ్డి, పతాని శ్రీను, బాబునాయక్, రామారావు, నక్క వెంకటేశ్వర్లు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్బా గాంధీ కళాశాలలో లెక్చరర్స్‌ను నియమించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్

నవతెలంగాణ-చండూరు

చండూరులో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో లెక్చరర్స్‌ను నియమించాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సైకిల్ యాత్ర బృందం చండూర్‌కి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి నూతనంగా కళాశాలలనూ ఏర్పాటు చేసి అందులో విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి లెక్చరర్స్‌ను నియమించడం మర్చిపోయారన్నారు. విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ సబ్జెక్టు సంబంధించిన లెక్చరర్స్ నియమించకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే చండూరు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో లెక్చరర్స్ నిరమించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అన్ని సంక్షేమ గురుకులలో నాణ్యమైన భోజనం అందే వరకు విద్యార్థి ఉద్యమాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్, కోర్ర సైదా నాయక్, కోరె రమేష్, రవిందర్, జగన్ నాయక్, సంపత్ చంద్, నవదీప్, శ్రవణ్, రాహుల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ స్వీపర్లకు కనీస వేతనమివ్వాలి

- వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం ముందు జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారం 27వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడారు. మరణించిన వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, 61 సంవత్సరం నిండిన వారిని జీవో నెంబర్ 45 ప్రకారం 15 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి నెలకు 10,500 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అనుసరించి స్వీపర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం నాయకులు చేన్న కృష్ణయ్య, ఎండీ.అజీమ్, కృష్ణవేణి, ఎస్‌డీ. ఇస్మాయిల్, డీ.పద్మయ్య, సిహెచ్.నాగయ్య, చెన్నయ్య, ఎల్లమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'శారదాంబ జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయం'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తొలి తెలంగాణ దశ ఉద్యమకారుడైన దేవరశెట్టి మధుసూదన్ సతీమణి శారదాంబ జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయమని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన శారదాంబ దశ దిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరుడైన మధుసూదన్ కుటుంబం త్యాగన్ని కొనియాడారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య గౌడ్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తి రామరాజు, జిల్లా అధ్యక్షులు బోమ్మడి లక్ష్మి నారాయణ, నార్కట్పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

డాడిస్ రోడ్ యాప్ ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-మిర్యాలగూడ





వాహనదారులందరికీ డాడిస్ రోడ్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాడిస్ రోడ్ అనే నూతన వాహన రక్షణ యాప్‌ను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ఉన్న వారు రిజిస్ట్రేషన్ కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాల్సిన అవసరం లేదని, ఈ యాప్ గల స్టికర్ క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే పత్రాలన్నీ చూపిస్తుందని తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌గాని అయిపోతే వాహనదారుడికి నోటిఫికేషన్ అలెర్ట్ వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డాడిస్ రోడ్ యాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో నేడు జరగనున్న చిట్యాల, నార్కట్ పల్లి, కట్టంగూర్ మండలాల ప్రాంతీయ పార్టీ క్లాసులకు మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని జయప్రదం చేయాలని వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ క్లాసులలో రాష్ట్ర నాయకులు పాల్గొని క్లాసులో బోధిస్తారని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.శనివారం మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలో కలెక్టర్ పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తన సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో పాటల రూపంలో అవగాహన కల్పించి మాట్లాడారు.వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల, ఒంటరి మహిళ,బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు పెన్షన్ ప్రభుత్వం ఇవ్వడం ద్వారా ఆసరా అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు గంటభిక్షపతి, శ్రవణ్,శంకర్, సాయి, సుధాకర్,నిర్మల, స్రవంతి, రాధ, ప్రియదర్శిని, ఇందిర పాల్గొన్నారు.

గడప గడపకు జగదీశన్న కప్ బహుమతి

నవతెలంగాణ-సూర్యాపేట

జగదీశన్న కప్‌లో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతి ప్రదానం చేస్తామని 27వ వార్డు కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మీకాంతమ్మవెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం స్థానిక 27 వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం ఈ 9 ఏండ్లలో జరిగిందన్నారు.దానికి కారణం మంత్రి జగదీశ్‌రెడ్డి అని, అటువంటి నాయకుడికి మూడోసారి ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరువెంకన్నగౌడ్,కక్కిరేణి నాగయ్యగౌడ్, శబరి,కక్కిరేణి సత్యనారాయణగౌడ్, పల్సావెంకన్న,జలగంసత్యంగౌడ్, రాపర్తి రవిగౌడ్, బూర సతీష్, గోవర్ధన్, రాపర్తి సైదులు, రహీం,మహేష్,అన్నతుల విజయ్,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికులెదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు.శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయి జేఏసీ నాయకులతో కలిసి తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో ఇటీవల జాయింట్ చర్చలు జరిపామని తెలిపారు.త్వరలో ముఖ్యమంత్రితో గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను చర్చించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాల్లో ఉన్న మురికిని శుభ్రపరుస్తూ చాకిరీ చేస్తున్నారన్నారు.న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపుపాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లెవెంకటొరెడ్డి,మండల



హుజూర్‌నగర్‌లో...



మోతెలో...

కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, వి.సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, పట్టణ కార్యవర్గ సభ్యులు రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.ఆసిన్‌మియా, కొండలు,ఎల్లమ్మ, మరియమ్మ, సరిత, వాణి, నాగరాజు, వినోద్, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు,వెంకటేశ్వర్లు, నవీన్, వెంకన్న, ప్రసాద్ ,రత్నం, అంజి, ఇందిరమ్మ, భూపాల్, ఆంజనేయులు, రంగారెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల :సమాన పనికి సమాన వేతనం అందించడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యాడని తెలంగాణ జనసమితి మండలఅధ్యక్షులు సుమన్‌నాయక్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ సమితి నాయకులు నర్సింహ, బాబుసింగ్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ : మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్య పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరింది.సమ్మెకు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మేడి కృష్ణమాదిగ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ములకలపల్లి రవన్నమాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బత్తుల వెంకటరాములు మాదిగ, మురపాక జగన్‌మాదిగ, పల్లెలో రాములు మాదిగ , మాతంగి నాగయ్య బొడ్డు పీటర్, జీపీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలకేంద్రంలో జీపీ కార్మికులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాకుబ్, గోపగాని సత్యంకొండ సైదులు, మచ్చసైదులు, వెంకన్న,కె.శ్రీను, చారి, ముత్తయ్య,బాలకృష్ణ, మౌలానా,నర్సిరెడ్డి, వెంకన్న, లింగమ్మ ,కనకమ్మ, నాగమణి, నాగాచారి పాల్గొన్నారు.

మోతె: గ్రామపంచాయతీ కార్మికుల ప్రభుత్వ ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు, బీసీసంఘం నాయకులు అంజియాదవ్ కోరారు.జీపీ కార్మికుల సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏసు, మండల అధ్యక్షుడు రవిచంద్ర హక్కులయ్య, తిరుపతయ్య, పరుశరాములు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సక్క పాల్గొన్నారు.

మునగాల: గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదేనర్సయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు. సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జీపి జిల్లా సహాయ కార్యదర్శి వాసి



మునగాలలో...

మేకల వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎం.వెంకన్న, పి.నర్సయ్య, వసరం, బి.పరుశరాములు, టి.ముత్తయ్య డి సైదులు, ఎన్.గోపిరెడ్డి, టి.రమేశ్, మల్సూర్, ఎం.రాజేష్, బి.నర్సయ్య, రాజు, బి.సీతారాములు, కుమారి, పార్వతి, రేణిక, ఆర్.గోపయ్య మరియమ్మ, రాములమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరానికి విశేష స్పందన

- 600 మందికి పైగా వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యం, మిర్యాలగూడ బాలాజీ హాస్పిటల్ వైద్య బృందంచే నిర్వహించిన వైద్య శిబిరానికి శనివారం విశేష స్పందన లభించింది. సమీప గ్రామాలైన మహంకాళిగూడెం, రావిపహాడ్, కొత్త తండా, కల్మెట్‌తండా, శూన్యపహాడ్, జాన్‌పహాడ్ తదితర గ్రామాల నుండి విరివిగా ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె సంబంధిత ప్రాథమిక పరీక్షలు, గర్భకోశ సమస్యలకు వైద్యుల సలహాలు, సూచనలతో పాటు, ఉచిత మందులను పొందారు. కర్మాగారం ఆడిటోరియంలో ఈ శిబిరాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావులు ప్రారంభించారు. నేడు సమాజంలో మారిన సామాజిక, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యాజమాన్యం సూచించింది. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించే కార్మికులతో పాటు, పరిసర గ్రామాల ప్రజలకు సైతం వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల మండల ప్రజలు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



హుజూర్‌నగర్ ఆర్డీఓగా జగదీశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నూతన ఆర్డీవోగా ఎస్.జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతన ఆర్డీఓను హుజూర్‌నగర్ తహసీల్దార్ జయశ్రీ,ఇతర సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా శీత్లా భవాని పండుగ

నవతెలంగాణ-అనంతగిరి

సీతల భవాని పండుగ వేడుకలను గిరిజనులు సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సీతల భవాని పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం బొజ్జగూడెంతండాలో గిరిజనుల ఆరాధ్యదైవం సీతలభవాని పండుగ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. గిరిజన వేషధారణలతో మహిళలు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ పురుషులు డప్పు చప్పులు చేస్తూ మొలకెత్తిన వరి నార్లను నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా వెళ్లి దేవతలకు సమర్పిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్‌నాయక్, గ్రామ పెద్దకాపు సూర్యానాయక్ ,స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పంతులు,లచ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా రవి,భూక్యా కోటేశ్వరరావు,ధరావతు హుస్సేన్ నాయక్,వాసు,గుగులోతు రవి,ధరావత్ రామకృష్ణ, సుబ్బారావు, ఠాగూర్,రాంప్రసాద్,బాణావతు కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



మహోన్నతమైన వ్యక్తి దాశరథి

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ఉద్యమంలో స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం తన రచనలతో ప్రజల్లో చైతన్యం కల్పించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి దాశరథి కృష్ణమాచార్యులు అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు.శనివారం దాశరథి 99వ జయంతి సందర్భంగా పట్టణంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మెన్ షేక్ రహీమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ రహీం, లైబ్రెరియన్ మంగా,ఉపాధ్యక్షులు టి.రాధాకృష్ణ, గోపాల్, పుప్పాల కృష్ణమూర్తి, గడ్డం నర్సయ్య, జార్జి, హనుమంతరావు,వెంకట్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నెల్లుట్లరాజుకు పరామర్శ

నవతెలంగాణ-మద్దిరాల

మండలకేంద్రానికి చెందిన నెల్లుట్ల సోమయ్య ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందగా ఆయన కుమారులు, నవతెలంగాణ తిరుమలగిరి మండలం రిపోర్టర్ నెల్లుట్ల రాజు, నవీన్, నటరాజు,కుటుంబ సభ్యులను శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ వేర్వేరుగా పరామర్శించారు.సోమయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చేనేత సంఘం తిరుమలగిరి మండలసమన్వయకర్త వంగరి బ్రహ్మం, వంగరి సోమశేఖర్, బ్రాహ్మణపల్లి భవాని శంకర్, నవతెలంగాణ రాజు సోదరులు నవీన్, నటరాజు, సాగర్ ఉదయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంఉపాధిని ఎంచుకోవాలి

చివ్వెంల : యువకులు స్వయం ఉపాధిని ఏర్పర్చుకోవాలని, ప్రభుత్వ పరంగా వచ్చే అవకాశాలు ఉపయోగించుకోవాలని జెడ్పీటీసీ భూక్యా సంజీవ్ నాయక్ అన్నారు.మున్యానాయక్‌తండాలో శనివారం విజయ పాలకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.నేటి సమాజంలో యువకులు వాణిజ్యపరంగా, వ్యాపారపరంగా కూడా రాణిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు బికారినాయక్,బీఆర్ఎస్ నాయకులు ధరావత్ సాగర్‌నాయక్, నాయకులు భగవాన్,నరేష్,రవి, లక్పతి, కోట హుస్సేన్, కమలాకర్,సురేష్, రమేష్,రఘు, జగపతి,పచ్య, హరీష్, మనోజ్, తరుణ్, రాజు, అశోక్, సాయి, గిరి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవ అభినందనీయం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వైద్యరంగ అభివృద్ధి కోసం మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవ అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ అన్నారు.జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు అమలవుతున్న తీరు సమీక్షించడానికి శనివారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు.అనంతరం



ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు వైద్య కళాశాల ఏర్పాటుతోపాటు ఏరియాస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సబ్ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించడానికై ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పాటు జిల్లా స్థానిక నిధులను ఎక్కువ మొత్తంలో వెచ్చిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న మంత్రి కృషి అభినందనీయమన్నారు.వర్షాలు పడుతున్న ఈ కాలంలో ఈగలు, దోమలు తదితర కీటకాలతో సంక్రమిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు వ్యాధుల పట్ల ఆరోగ్య విద్యను అందిస్తూ, తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల పట్ల ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేయవలసిందిగా వైద్య సిబ్బందిని కోరారు.వ్యాధుల విషయంలో ప్రజలందరూ, సర్పంచులు, తదితర ప్రజాప్రతినిధులు అందరూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, ఆశాలకు ఇవ్వాల్సిన పారితోషికాల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వారికి రావాల్సిన అన్ని రకాల నగదు వారికి ఇప్పించడంలో అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. బోదకాలు వ్యాధిగ్రస్తులందరికీ పరిశుభ్రత కిట్స్ అందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజారోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు, పట్టణ దవాఖానాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆరోగ్య తెలంగాణ లక్ష్యసాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా అధ్యక్షులు భూతరాజు సైదులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గౌరవ ఎడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.వారి సమస్యలను డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కర్పూరపు హర్షవర్ధన్, కీటకజనిత వ్యాధుల నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ సాహితీ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కల్యాణచక్రవర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ షాబుద్దీన్, భాస్కర్‌రాజు, వాంకుడోత్ వెంకన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూపసూర్యనారాయణ స్వామి క్షేత్రాన్నిచ మండలకేంద్రంలో శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని శనివారం హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి, జిల్లా న్యాయమూర్తి రాజగోపాల్ సందర్శించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రవిశిష్టతను సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి తెలియజేసి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరింటెండెంట్ సంజయ్‌కుమార్, అర్చకులు రామశర్మ, శివరామశర్మ, అర్చకులు అర్వపల్లిరాంబాబు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



మల్లయ్య మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి మల్లయ్యయాదవ్ మృతి ఆపార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్ పద్మావతి అన్నారు.శనివారం స్థానికంగా మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,నాయకులు సామలశివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, జక్కులమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు చేనులో మిషన్ భగీరథ గుంత

నవతెలంగాణ-మోతె

మండలంలోని రాఘవపురం గ్రామంలోని రైతు గుండాల సత్యం చేనులో మిషన్ భగీరథ గుంత ప్రమాదాలకు నిలయంగా మారి ఏడాదికాలమైన పట్టించుకునే నాథుడే లేడు.రాఘవపురం ఎక్స్‌రోడ్డు స్టేజి నుండి రాఘవపురానికి వెళ్లే మూలమలుపు వద్ద పెద్దగుంత ప్రమాద హెచ్చరికలు మోగిస్తున్న సంబంధిత అధికారులు పెడచెవిన పెడుతున్నారని గగ్గోలు పెడుతున్నాడు. తన చేనులో ఉన్న గుంత వ్యవసాయ పనులకు అటంకం కలుగుతుందని వాపోయాడు.తన వ్యవసాయ పనులకే కాదు 24 గంటలు దారి వెంట వెళ్లే ప్రయాణికులకు రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు .వెంటనే అధికారులు చర్యలు చేపట్టకపోతే ఘోర ప్రమాదం పొంచి ఉందని రైతు వాపోయాడు.



నా కొడుకు నుండి రక్షణ కల్పించాలి

చివ్వెంల:కన్న కొడుకును నుండి తమకు రక్షణ కల్పించాలని చివ్వెంల మండలకేంద్రానికి చెందిన పోనుగోటి రామచందర్‌రావుజయమ్మ కోరారు.శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు.తమకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు పోనుగోటి వెంకట్రావు జన్మించారని తెలిపారు. ఒక్కడే కొడుకు కావడంతో అల్లారుముద్దుగా పెంచుకున్నామని తెలిపారు.ఇద్దరు కుమార్తెల పెండ్లిండ్లు చేశామని, కుమారుడికి కూడా ఏడేండ్ల కింద వివాహమైందన్నారు.తమ ఇద్దరి పేరు మీద ఉన్న 14 ఎకరాల భూమిని తన పేరు మీద చేయాలని ఇబ్బంది పెడుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. అతనితో తమకు ప్రాణహానీ ఉందని, రక్షణ కల్పించాలని తమ గోడును వెళ్లబోసుకున్నారు.

ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను ముగ్గుర్ని నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడి చేయడం ప్రపంచంలో మన భారతదేశం తలదించుకునేలా ఉన్నదని వెంటనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన పదవికి రాజీనామా చేయాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, న్యాయవాది తల్లమల్ల హసేన్ డిమాండ్ చేశారు.మణిపూర్ హింసాత్మక సంఘటనలను వ్యతిరేకిస్తూ శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద ప్రజాస్వామిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శ్రీరాములుమాదిగ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లేతో కలిసి మాట్లాడారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచిన తర్వాత కూడా ఈ దేశంలో బడుగు, బలహీన వర్గాలను కులాల పేరుతో, మతాల పేరుతో, వర్గాల పేరుతో ప్రతినిత్యం ఏదో ఒకచోట దౌర్జన్యాలు, హత్యలు, మానబంగాలు జరగడం విచారకరమన్నారు.ఈ దుర్ఘటన పై ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి నాతి సవేంద్రకుమార్, అవాజ్ జిల్లా కార్యదర్శి జహంగీర్,మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టల మల్లేశం మాదిగ, మాల మహానాడు జిల్లా ప్రధానకార్యదర్శి గాజులనర్సయ్య, మాలమహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు కాసిమల్ల వెంకటనర్సయ్య, సీనియర్ న్యాయవాదులు గుంటూరుమధు,బొల్లెద్దు వెంకటరత్నం, కోకరంజిత్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు జె.నర్సింహారావు, మాల మహానాడు ఉద్యోగులసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎడ్లముక్కంటి, మాలమహానాడు సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు అఖిల్,





మాలమహానాడు సూర్యాపేట జిల్లా యువత అధ్యక్షులు ఎడ్ల కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా డీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రేపాల లింగయ్య మాట్లాడారు.మణిపూర్‌లో కుకీ తెగ మహిళలను నగ్నం గా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దళిత మహాసభ అధ్యక్షులు వెంకట్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కోటయ్య, చామకూరి నర్సయ్య,మాల మహానాడు ఎర్రమల్ల రాములు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.రావు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సీహెచ్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎం.దశరథ రామారావు,పబ్బతి వెంకటేశ్వర్లు,కె.యోగానంద్ , జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనంద్‌భాస్కర్, జె.రమణ, జిల్లా కార్యదర్శులు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎ.రామకృష్ణ సీనియర్ సభ్యులు జె.అబ్రహం,జి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

మట్టపల్లి లక్ష్మీనృసింహుని దర్శించుకున్న కలెక్టర్,అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహున్ని శనివారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు కుటుంబ సమేతంగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్‌రెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయం వారు ఆలయ మర్యాదలతో





పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.వీరి వెంట హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి, మఠంపల్లి తహసీల్దార్ సాయిగౌడ్, ఆలయ అనువంశికధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్,చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మతి స్థిమితం తప్పిన మహిళను అన్నపూర్ణ ట్రస్టుకు తరలింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల

పట్టణంలో నాలుగురోజులుగా రోడ్డుపై సంచరిస్తూరోడ్డు పక్కన జీవిస్తున్న మతిస్థిమితం తప్పిన నార్త్‌ఇండియా మహిళను సేవా భారతి కమిటీ సభ్యులు శనివారం సురక్షిత ప్రాంతానికి తరలించారు.నల్గొండ అన్నపూర్ణ సేవాసమితి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబులెన్స్ ఏర్పాటుచేశారు.పురపాలక మహిళ సిబ్బంది నేరేడుచర్ల పోలీసుల సమక్షంలో ఆ మహిళలకు నచ్చజెప్పి అంబులెన్ ద్వారా సూర్యాపేట అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దేవరకొండ వనజకు అప్పజెప్పారు.ఈ కార్యక్రమంలో సేవా భారతి కమిటీ సభ్యులు సపావత్ రాము, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, ఇంజమూరిరాములు, జెట్టి వెంకన్న,శంకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, బాలెన వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కొండ రాజు

తుంగతుర్తి: యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా మండలకేంద్రానికి చెందిన కొండ రాజును నియమిస్తూ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ కన్వీనర్ మంజుజైన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా యువజన నాయకులు కొండ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి,ఈ ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ ఏ నమ్మకంతో నియమించిందో,ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా,శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా పలువురు రాజును ఘనంగా సన్మానించారు.

అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో అవుట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పురపాలక కమిషనర్ చక్రపానికి వినతిపత్రం అందజేశారు. సిబ్బంది, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పోరెడ్డి ప్రసాద్, ఎలుగల శివ ప్రధాన కార్యదర్శి, కందుల రమేష్ ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు గంధ మల్ల వెంకటయ్య, గొల్లపల్లి ఏలియా, కందుల బాలమ్మ, కోనపురం జయమ్మ, గూడెపు రమేష్, చీటకూరు యాదగిరి, గ్యార పరశురాం, గ్యార జమ్మయ్య, జంగిటి యాదగిరి, మహమ్మద్ జాయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు

ఆలేరుటౌన్ : ఆలేరు నియోజకవర్గ యువతీ,యువకులకు డీసీసీబీచైర్మెన్ గొంగిడ మహేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించనున్నట్టు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ వచ్చి 18 ఏండ్లు నిండిన వారికి మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని లైట్ వెహికల్స్ కార్యాలయం వద్ద ఈనెల 28వ తేదీన దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎస్సెస్సీ మెమో, ఆధార్ కార్డు, పాస్ ఫొటోలు, పాన్ కార్డ్ జీరాక్స్ అందజేయాలని కోరారు. టూ వీలర్, ఫోర్ వీలర్ ప్రస్తుతం లెర్నింగ్ (ఎల్ఎల్ఆర్) లైసెన్స్ తో 45 రోజుల తర్వాత పర్మినెంట్ లైసెన్స్ ఇప్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాని మల్లేశం, మార్కెట్ డైరెక్టర్లు పసికంటి శ్రీనివాస్ , పత్తి వెంకటేష్, నాయకులు వెంకటేశ్ , తదితరులు పాల్గొన్నారు.

పెన్నా అనంతరామ శర్మను పరమార్శించిన సీపీఐ(ఎం)జిల్లా కమిటీ



నవతెలంగాణ- భువనగిరి

నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీపీఐ(ఎం) ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ అనారోగ్యంతో నల్లగొండ పట్టణంలోని తమ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శనివారం సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శర్మ జిల్లా కమిటీకి పలు సూచనలు చేస్తూ మాట్లాడారు. రానున్న కాలంలో కమ్యూనిస్టుల పాత్ర మరింత అవసరం ప్రజలకు ఉన్నదని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా మహిళల పైన మేధావుల పైన దళిత గిరిజన వర్గాల పైన దాడులు హత్యలు, లైంగికదాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తపరిచారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) పార్టీ యువత, మహిళల మీద కేంద్రీకరించి నాయకత్వాన్ని తయారు చేయాలని సూచించారు. సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామానికి చెందిన వై. జాన్ రెడ్డికి మంజూరైన రూ.3 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్కును అందజేశారు. అంతకుముందు ముస్లిం మైనార్టీలకు చెందిన పలువురి కుటుంబాల సభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ,లబ్దిదారులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికోసం ఆర్థిక సహాయం

ముస్లిం మైనార్టీలకు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా, స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాయాన్ని, శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత



మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో లబ్దిదారులకు అందజేశారు.ఆలేరు మున్సిపాలిటీ 2 రెండు లక్షల యూనిట్లు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ రెండు లక్షల యూనిట్లు - 2,గుండాలకు ఒక లక్ష యూనిట్ -1, మోటకొండూరుకు ఒక లక్షా యూనిట్, ఆత్మకూరుకు ఒక లక్ష యూనిట్, మొత్తం తొమ్మిది యూనిట్లు నియోజకవర్గ వ్యాప్తంగా అందజేశారు.

ఓటర్ జాబితా నిర్వహణలో బీఎల్ఓల పాత్ర చాలా కీలకం



- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఓటర్ జాబితా నిర్వహణలో బీఎల్ఓల పాత్ర చాలా కీలకమైనదని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలం బూత్ లెవెల్ ఆఫీసర్ల ,సూపరువైజర్ల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో ,నిర్వహణలో బీఎల్ఓలు తగుజాగ్రత్తలు పాటించాలన్నారు.నిష్పక్షపాత ఎన్నికల కోసం కచ్చితమైన, తప్పులు లేని ఓటర్ల జాబితా చాలా ముఖ్యమైనన్నారు. మహిళలు, యువకులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ ,సమాజంలోని అరిరర వర్గాలకు చెందిన అర్హులైన పౌరులను ఓటరుగా చేర్చాలన్నారు. 18 ఏండ్లు నిండిన పౌరులు ఈ సంవత్సరం అక్టోబర్ 1 లోపు కొత్త ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రామకృష్ణ, మండల అభివృద్ధి అధికారి పి.జ్ఞాన ప్రకాశరావు, ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం.తిరుపతిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్లు కిషన్, ఇద్రిస్ పాల్గొన్నారు.

యాదవులపై కక్ష తగదు

నవతెలంగాణ-ఆలేరురూరల్

యాదవుల పై బీర్ల ఐలయ్యకు రాజకీయ కక్ష తగదని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శిరమైన వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలో రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ పై స్థానిక కాంగ్రెస్ ఎంపీటీసీలతో అవిశ్వాస తీర్మానం పెడుతూ కక్షపూరితంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యాదవులపై రాజకీయ కక్ష కొనసాగితే భవిష్యత్తులో ఆలేరు నియోజకవర్గంలో యాదవులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఐలయ్య రాజకీయ భవిష్యత్తును నియోజకవర్గంలోని యాదవ



సోదరులందరూ ఓటుతోనే సమాధానం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టి రమేష్ యాదవ్, కార్యదర్శి జక్కుల వెంకటేష్ యాదవ్, కావటి స్వామి యాదవ్, గుండేటి శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, ఆత్మకూరు మండల కూరెళ్ళ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, జింకల రామకృష్ణ యాదవ్, జింకల భరత్ యాదవ్, గాజుల చంద్రయ్య యాదవ్, సొంటెం ప్రవీణ్ యాదవ్ శిర బోయిన నరేష్ యాదవ్, గొల్ల రాములు యాదవ్ పాల్గొన్నారు.

ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. శనివారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఈవీఎం, ఏవిప్యాట్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, నమూనా ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఇవిఎం ప్రదర్శన కేంద్రాల ద్వారా, సంచార ప్రదర్శన వాహనాల ద్వారా రాబోయే సాధారణ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతున్నందున ప్రజలందరూ ఓటింగ్ విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం నాగేశ్వరా చారి, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ నుండి వలిగొండకు వెళ్లే డబుల్ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుకృష్ణ మాట్లాడారు. చౌటుప్పల్ నుండి వలిగొండకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురై మృతిచెందుతున్నారని తెలిపారు. రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రాత్రివేళల్లో గుంతల కారణంగా ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయన్నారు.



పిలాయిపల్లి కాల్వ మీద బ్రిడ్జి ఎత్తుగా నిర్మించడంతో ప్రజలకు రవాణా సౌకర్యం తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎమ్‌డి.ఖయ్యుమ్, మున్సిపల్, మండల అధ్యక్షులు దేప రాజు, సామిడి నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కా కుమారి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మణిపూర్‌లోని కాంగ్‌పోక్పీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను కఠినంగా శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ ,ఊశానేజ. శనివారం మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మణిపూర్ ఘటనను నిరసిస్తూ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో ఎంతోమంది మహిళలు లైంగికదాడులకు, వేధింపులకు గురవుతూనే ఉన్నారని ఇల్లు, ఆస్తుల్ని కోల్పోయారని దారుణమైన హింసను అనుభవిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలకు రక్షణగా ఏ చట్టాలూ, న్యాయాలూ నిలబడడం లేదన్నారు. ప్రజలంతా తమ హక్కుల రక్షణ కోసం ముందుకు రావాలన్నారు. అమానుష కాండకు కారకులైన వారందర్నీ అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు కొండమడుగు కమలమ్మ, కొండమడుగు ఎల్లమ్మ, కూకుట్ల రాములమ్మ, జక్కుల మంగమ్మ, బొడుసు నరసమ్మ, జక్కుల రాములమ్మ, రాంపల్లి బాల నర్సమ్మ, కొండ యశోద, అండమ్మ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన ముగ్గురు ఆదివాసీ మహిళలను వివస్త్రను చేసి,ఊరేగించి, లైంగికదాడి చేసి హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆ పార్టీ



కార్యాలయంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి చిరబోయిన రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మణిపూర్‌లో ముగ్గురు మహిళలపై మే 4న జరిగిన లైంగికదాడులకు ముందే మేయితీ తెగకు చెందిన అరాచక గ్యాంగ్ కుకీ తెగకు చెందిన ఆదివాసీ గ్రామంపై జరిగిన పాసవిక చర్యలను ఖండించారు. ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతున్న జాతీయ మీడియా ఆదివాసీ ప్రజలు,మహిళలపై ఇంత దుర్మార్గమైన ఘటనలు జరిగితే ప్రపంచానికి తెలియకుండా కట్టిపెట్టాయన్నారు. మహిళల పట్ల జరిగిన ఘోరాలకు, మీడియా స్పందించకపోతే,డబ్బులే ప్రధానమనుకుంటే ఈ దేశం వల్లకాడుగా కావడానికి ఎంతో కాలం పట్టదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పద్మ సుదర్శన్,ఊరడి రామ చంద్రు, కుర్రి సత్యనారాయణ, చిర బోయిన కొమురయ్య, కె. మార్కండయ్య, బడిక ఉపేందర్, పాకాల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసిన బీజేపీ కేంద్ర సర్కార్ దుర్మార్గపు చర్యను ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఖండించారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాదాపు మూడు నెలల నుండి మణిపూర్ రాష్ట్రంలో మైతి , కూకి జాతుల మధ్యలో ఘర్షణ జరుగుతున్నదని ఆ ఘర్షణలను నిలువరించడంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అదేవిధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మణిపూర్ రాష్ట్రం ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేసి కుకీజాతి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అత్యాచారానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు ఉన్నారు.

ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం



- గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేపీసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు అన్నారు. శనివారం భువనగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని వరంగల్ హైవే రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతన చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ బీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు రెడ్డబోయిన ఐలయ్య, బొల్లెపల్లి స్వామి, ఎల్లేషు, కోటేశు , శంకరు మహేందర్, కుమారు, రవి, ఆంజనేయులు, రేణుక అనిత బుజ్జమ లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ సమ్మె శిబిరాన్ని సందర్శించి, పూర్తి మద్దతు ప్రకటించారు. కనీస వేతనమివ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వనం రాజు, బందేలు ఎల్లయ్య చింతల శివ పాల్గొన్నారు.



రామన్నపేట : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 17 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధానకార్యదర్శి నకరికంటి రాము మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయపంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శుభకోటి శ్రీనివాస్ చారి, ముత్యాల సాయిలు, పాలెం స్వామి, ఎండి బాబు, దొంత నరసింహ, అనెగంటి మహేష్, కొండగడప నవీన్, జింక లింగయ్య, మంటి నాగరాజు, గాదె సాయిలు, మెండె లావణ్య, కొమ్ము లక్ష్మమ్మ, పెద్ద లక్ష్మమ్మ, గాదె మంగమ్మకాడ యాదమ్మ, బొడ్డు రమేష్, గాదె యాదయ్య తుర్కపల్లి రాములు,మంచాల రేణుక, నకరికంటి ప్రమీల, నకరికంటి సుదర్శన్, చిత్ర కంటి శోభ, కొమ్ము కవిత, బందెల ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. సందర్భంగా పంచాయతీ కార్మికులు వంటా వార్పుతో నిరసన తెలిపారు. సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కారోబార్ బిల్ కలెక్టర్లు గా విదులు నిర్వహిస్తున్న వారిని సహాయ పంచాయతీ కార్యదర్శిగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుడు పాశం బాలయ్య, సిల్వర్ రమేష్, పొట్ట రవి, వంగూరి బాలరాజ్, కొరిమెళ్ళ మాధవి, తొర్రి యాదగిరి, తిక్క యాదగిరి లింగం, మన్నే సుగుణమ్మ, పొట్ట మైసమ్మ, ఊట్ల లింగమ్మ, బండి మల్లేష్, మార్కండేయ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత సంఘం రాష్ట్ర నాయకులు దుపటి వెంకటేష్ ,ఆవాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇక్బాల్ ,సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ జేఏసీ మండల అధ్యక్షులు రమేష్, జీపీ కార్మికులు లక్ష్మీ ,ఉప్పలమ్మ, యాదగిరి ,దేవయ్య ,అంజయ్య ,దివ్య ,యాకోబు, బాబు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. శనివారం పురపాలక కేంద్రంలో నేతాజీ చౌరస్తా బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులనురెగ్యులర్ చేసి వారికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులు చాంద్ పాషా లింగస్వామి బాబు భీమయ్య శంకర్ తదితరులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు .

తుర్కపల్లి : మండల కేంద్రంలోని 17 రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య సంఘీభావం తెలిపారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు, సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, బొడ్డుపల్లి వెంకటేశం రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం, జిల్లా నాయకులు గడ్డమీది నరసింహ ,కళాకారులు ఎండి జహంగీర్, గ్రామపంచాయతీ సంఘం మండల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, సామెతలు ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి భూషి శేఖర్ ,కోశాధికారి కృష్ణ, కార్యవర్గ సభ్యులు ధనావత్ మల్లేశం, బాద్శా బాలాజీ ,గోపాల్ ,సంతోష, పద్మ, పోచమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్:గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శనివారం 17వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు 17 రోజుల నుండి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. అర్హులైన కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమ్మెలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, కార్మికులు గుడ్డేటి పాపయ్య, బిక్షపతి, దానయ్య, రమేశ్, నవ్య, మారమ్మ, జయమ్మ, పద్మ, జంగమ్మ, స్వరూప, సంతోష, రాజు పాల్గొన్నారు.



నిధులు మంజూరైనా నిద్రమత్తులో కాంగ్రెస్ నిరసనలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం లోని వాగులు ప్రవహిస్తున్న దగ్గర, నీటి ప్రమాదాలను నివారించేందుకు ,ప్రజల సౌకర్యార్థం వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ నిద్రమత్తులో కాంగ్రెస్ నాయకులు నిరసనలు ధర్నాలు చేపడుతున్నారని ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం అన్నారు.శనివారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ , స్థానిక ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఇటీవల రాజపేట మండలంలో పారుపల్లి గ్రామంలో 12 కోట్ల 50 లక్షలు, రేణిగుంటలో 8 కోట్ల 30 లక్షలతో హై లెవెల్ బిడ్జి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. కాల్వపల్లి రూ.4కోట్లా50 లక్షలు అగ్రిమెంట్‌తో ఉందని వివరించారు.కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని మాట్లాడడం సిగ్గుచేటన్నారు.. ఆలేరులో ప్రతి శనివారం జరిగే ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఇటీవల ఆలేరు మండల కేంద్రం లో కొలనుపాక వాగు పై కాంగ్రెస్ పార్టీ నాయకులు హై లెవెల్ బ్రిడ్జ్ మంజూరు కోసం ధర్నా చేయడం కాంగ్రెస్ నాయకుల సోమరిపోతు తనానికి నిదర్శనన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు,ఆర్. నర్సింహులు, మార్కెట్ డైరెక్టర్ లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్,ఆత్మ చైర్మన్ జెల్లీ నర్సింహులు, ఆర్‌టీఏ మెంబెర్ పంతం కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, దయ్యాల సంపత్, ఎస్ కె మహమ్మద్,బింగి రవి, టీదని మధు, సంతోష్, బింగి గణేష్, వెంకటేష్, హేమెంధర్, సత్తయ్య , తదితరులు పాల్గొన్నారు.



పెంచిన వికలాంగుల పెన్షన్ ఇవ్వాలి

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెంచిన రూ.1000 వెంటనే అమలు చేస్తూ జీవో జారీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు శనివారం స్థానిక దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత నెల 9న మంచిర్యాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగుల పెన్షన్ 3016కు మరో వెయ్యి రూపాయలు అదనంగా కలిపి జులై నెల నుండి 4016 అందిస్తామని ప్రకటించారన్నారు. దీంతో వికలాంగులు చాలా సంతోషపడ్డారని తెలిపారు. హామీ ఇచ్చి 45 రోజులు గడుస్తున్నా అమలుకు మాత్రం నోచుకోలేదన్నారు. తక్షణమే జీవో విడుదల చేసి ముఖ్యమంత్రి వికలాంగులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్, జిల్లా కోశాధికారి బోల్లపెల్లి స్వామి, మహిళ విభాగం జిల్లా కన్వీనర్ కొత్త లలిత పాల్గొన్నారు.

ఎస్ఐ నాగరాజుకు సన్మానం

అడ్డగూడూర్:ఇటీవల మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును శనివారం స్థానిక మండల యువకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, బాలెంల అరవింద్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, వార్డు మెంబర్ గూడెపు రేవతిపరమేష్, పట్టణశాఖ యువజన విభాగం అధ్యక్షుడు గూడెపు నరేష్,ఎస్సీసెల్ పట్టణశాఖ అధ్యక్షులు బాలెంల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన మానవజాతికి అవమానకరం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్ రాష్ట్రంలో మే 2న ఇద్దరు మహిళలపై జరిగిన దారుణ అత్యాచార ఘటన భారత సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశారు.శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.78 రోజులుగా మణిపూర్‌లో రెండుతెగల మధ్య జరుగుతున్న హింసాత్మక ఘర్షణలు దేశం మొత్తం చూస్తున్న ఈ దేశాన్నీ ఏలుతున్న సూట్ బూట్ ప్రధానికి కనిపించక పోవడం సిగ్గు చేటన్నారు.విదేశీ మీడియా సంస్థలు, దేశీయ మీడియాలో హింసాత్మక ఘటనలపై బ్యానర్ వార్తలు రాసిన ప్రధాని మోడీ చూసి చూడనట్లు, పట్టి పట్టనట్లు వ్యవహరించడం,ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు జవాబును దాట వేయడం చూస్తే అక్కడి మైనార్టీ తెగలపై హిందూవులు జరిపిన దాడిగా చూసి వదిలివేసినట్టుగా కనిపిస్తుందన్నారు.2002 గుజరాత్ అల్లర్ల సందర్భంగా మోడీ ముఖ్యమంత్రిగా ముస్లీం మైనార్టీల ఊచకోత పట్ల మౌనముద్రవేసినట్టుగా మణిపూర్‌లో కుకి, నాగతెగలు క్రిస్టియన్ మతంలో ఉన్నారనే కసితోనే మోడీ మౌన ముద్ర వేశారని విమర్శించారు.స్వయంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రినే ఒక్కసారి ఘటన కాదు వందలు జరిగాయని చెప్పడం చూస్తే భీరన్‌సింగ్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు.నిర్లక్ష్యం వహించిన ముఖ్యమంత్రిని వెంటనే అరెస్టు చేసి ఆ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోరారు.హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇంకుడుగుంతల నిర్మాణపనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఇంకుడుగుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ డీఆర్‌డీఏ డాక్టర్ పెంటయ్య అన్నారు.శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అవార్డుల పోటీలలో ఉన్న కొండాపురం గ్రామ పంచా యతీని సందర్శించి అక్కడ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వారం రోజులలో కేంద్ర బృందం జిల్లాను సందర్శించి గ్రామాలను పరిశీలన చేసే సమయంలో కొండాపురం గ్రామంలో నిర్వహిస్తున్న పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఇంటింటికి ఇంకుడుగుంతల నిర్మాణం,మరుగుదొడ్ల నిర్మాణం గోడల మీద ప్రచార చిత్రాలు, బజార్లలో నీరు నిల్వ లేకుండా, గుంతలు లేకుండా నిర్మాణం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య,సర్పంచ్ వేనేపల్లి సుగుణమ్మ,నర్సింహారావు, ఎంపీటీసీ బుడిగం సైదమ్మ లింగయ్య ,ఏపీఓ, ఎంపీఓ, తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్మిక ప్రతినిధులు

నవతెలంగాణ-సూర్యాపేట

కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ 73 వర్ధంతి వేడుకలు శనివారం స్థానిక బజార్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1970 లో సూర్యాపేటలో హమాలీగా, గుమస్తాగా తన జీవితాన్ని ప్రారంభించి ఈరోజు కిరాణా ఫ్యాన్సీ అండ్ మర్చంట్ అధ్యక్షుడు స్థాయికి వచ్చినా కార్మిక దృక్పథంతో ఆయన ఉన్నారన్నారు.సూర్యాపేటలో గుమాస్తాల సంఘాన్ని (సీఐటీయూ) మొదటిసారి నిర్మించి దానికి నాయకుడిగా చాలా కాలం పని చేశారన్నారు.వివేకానంద వృద్ధాశ్రమం దురాజ్‌పల్లిలో నిర్మాణంలో బొమ్మిడి పాత్ర ఉందన్నారు.ఆయన వర్తకసంఘం గాంధీపార్క్ జాయింట్ సెక్రెటరీగా పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి,బత్తిని సైదులు, పెద్దబాబు, బర్ల శ్రీను, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టును సందర్శించారు. ఈ మేరకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ న్యాయ సేవలు ప్రజలకు చేరువయ్యే విధంగా కోర్టులు పనిచేస్తున్నాయని, జడ్జి, న్యాయవాదులు సమ న్వయంతో పని చేస్తూ కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్క రించాలన్నారు. సమ స్యలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం కోర్టు భవనం కోసం కేటా యించిన స్థలాన్ని పరి శీలించి సంతోషం వ్యక్తం చేశారు.త్వరలో నూతన భవనానికి నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జడ్జి రాజగోపాల్, తుంగతుర్తి జడ్జి రాచర్ల శాలినీ, కోర్టు సూపరింటెండెంట్ ఉమా, సీనియర్ అసిస్టెంట్ పద్మ, అంజయ్య, త్రిశూల్, సర్కిల్ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు కుమారస్వామి, సత్యనారాయణ, జ్ఞాన సుందర్, చంద్రమౌళి, పూల్సింగ్, రాజారాం, ప్రతాప్, సతీష్, హరిచరణ్, నాగరాజు, అనిల్, వంశీ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేటా మునిగినట్టే

కోదాడరూరల్:రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేటా మునిగినట్టేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖర్ని నిరసిస్తూ మండలంలోని గుడిబండ రైతువేదిక పరిధిలోని రైతులతో నిర్వహి ంచిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతాంగాన్ని ఆగం చేసిందే ఆ పార్టీ దుష్టపాలన, వారి పాలనలో సాగునీరు కాదు కదా, కనీసం తాగేందుకు కూడా నీళ్ళు లేని దుస్థితి ఉందన్నారు. కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు.వారి పాలనలో అంతా రైతు ఆత్మహత్యలేనన్నారు.కాంగ్రెస్ వ్యాఖ్యలపై తీవ్రంగా విమర్శించారు. పైగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించకపోవడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణకుమారిశేషు, రైతు సమన్వయసమితిమండల అధ్యక్షులు అనంతసైదయ్య, వైస్ఎంపీపీ రాణి బ్రహ్మయ్య,సొసైటీ చైర్మెన్ రమేష్ పాల్గొన్నారు.



బాల్‌భవన్‌కు మ్యూజిక్ సౌండ్ సిస్టం,స్పోర్ట్స్ కిట్ బహూకరణ

నవతెలంగాణ-సూర్యాపేట

బాల్‌భవన్‌కు మ్యూజిక్ సౌండ్ సిస్టం,స్పోర్ట్స్ కిట్‌ను విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నిర్వాహకులకు అందజేశారు.శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కిట్‌ను పంపిణీ చేశారు.కాగా బాలభవన్‌లో మ్యూజిక్ సౌండ్ సిస్టం,స్పోర్ట్స్ కిట్ కొరత ఉందని గమనించిన బాల్ భవన్ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షురాలు గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన రూ.50 వేల విలువైన మ్యూజిక్ సౌండ్ సిస్టంతో పాటు స్టూడెంట్స్‌కు ఆటలు ఆడటానికి స్పోర్ట్స్ కిట్‌ను సొంతనిధులతో అందజేశారు.ఈ సందర్భంగా బాల్ భవన్ సూపరింటెండెంట్ బండిరాధాకృష్ణారెడ్డి మంత్రికి, ఆయన సతీమణి సునీతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్‌భవన్ స్టాఫ్ దాసరి ఎల్లయ్య, ఉమా, సత్యనారాయణసింగ్, అనిల్,వీరయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు విశ్రాంత అధ్యాపకుడు హమీద్‌ఖాన్,సంధ్య,దివ్య రేఖ తదితరులు పాల్గొన్నారు.

మర్రికుంటతండాకు బీటీరోడ్డు నిర్మాణం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మర్రికుంట తండా గ్రామపంచాయతీకి వెళ్లే రహదారి గుంతలతో అస్తవ్యస్తంగా ఉండడం వల్ల బాటసారులకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు అకస్మికంగా ప్రమాదాలు జరగడం, ఆసుపత్రికి వెళ్లేవారు గర్భిణి స్త్రీలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు అనేకసార్లు విన్నవించినా పట్టించుకోని పరిస్థితి. ఈ విషయం కాంగ్రెస్ మండలపార్టీ దృష్టికి వచ్చిన వెంటనే ఆ పార్టీ బృందం స్పందించి బురదమయంగా మారిన రహదారిలో స్థానిక మహిళలు, యువకులతో కలిసి నాట్లు వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేశ్ మాట్లాడుతూ మర్రికుంటతండా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, ఎస్టీసెల్ చైర్మెన్ గుగులోతుప్రేమ్‌ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు దూపాటి మల్లయ్య, రాజునాయక్,గ్రామ శాఖఅధ్యక్షులు బానోతు భాస్కర్, శ్రీను,రాజేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు బోర్ల వంశీ, రోషగా అధ్యక్షులు సైదా, రాకేష్, మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం, నగదు వితరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎండీ.ఆసిఫ్ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అంతటి పారిజాత నరసింహగౌడ్ అండగా నిలిచారు. శనివారం కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యంతో పాటు రూ. 5000ల నగదును అందించారు. కార్య క్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు రఘునారెడ్డి, సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, అంజిరెడ్డి, అంశల శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

చిత్తడి..చిత్తడి

- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కాసర్లపాడు ఆవాస గ్రామమైన తూర్పు తొండ మట్టిబాట మూడు రోజుల నుండి కురుస్తున్న చిరుజల్లులకు రోడ్డు కాస్త పూర్తిగా బుర్దమయంగా మారి తీవ్ర అసౌకర్యాలకు ప్రజలకు గురవుతున్నామన్నారు.కాలు పెట్టేస్థితిలో కూడా లేవని తాము పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడని వాపో తున్నారు.ఆవాస గ్రామంగా ఉండ డంతో పాఠశాలకు పిల్లలు వెళ్లేటప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి రాకపోకలు కూడా లేవని గతంలో తమ రోడ్డును మార్చాలని అధికారులకు నాయకులు తెలియ జేసినా ఏ ఒక్కరు చూసిన పాపాన పోలేదని తండావాసులు ఆరోపిస్తున్నారు.రోడ్డు నిర్మాణం చేపడతామన్నారే కానీ నేటికీ బీటీరోడ్డుగా నిర్మాణం చేపట్టలేదన్న విమర్శలు వినవస్తున్నాయి.వర్షం కురిసినప్పుడల్లా తమ బాధను ఎవరికీ చెప్పలేని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. ప్రస్తుతం మట్టిబాట కురిసిన మూడు రోజులు చిరుజల్లులకే గుంతలమయమైంది.వెంటనే బీటీరోడ్డుగా మార్చాలని తండావాసులు కోరుతున్నారు.



కొద్దిపాటి వర్షమొచ్చినా తిప్పలు తప్పడం లేదు

తండావాసి- రమేశ్

నా చిన్నతనం నుండి నేటికి తండాకు రోడ్డు నిర్మాణ సక్రమంగా లేదు.కొద్దిపాటి వర్షం వచ్చినప్పుడల్లా ఇబ్బందులకు గురవుతున్నాం.వెంటనే మట్టిబాటను బీటీగా రోడ్డుగా మార్చి తమ ఇబ్బందులను తీర్చాలి.

అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు.రాజధాని నుండి రాజధాని వరకు పాదయాత్ర శనివారం పట్టణానికి చేరుకోవడంతో స్థానిక నాయకులు వారి యాత్రకు సంఘీభావం తెలుపుతూ పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు.అనంతరం దుర్గాపురం వద్ద కాకతీయ సేవా సమితి కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా హైదరాబాదు 10 ఏండ్ల కాలం పూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు.టీడీపీ ప్రభుత్వం అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ప్రకటిస్తే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. హైకోర్టు తీర్పును గౌరవించి అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిగా అభివృద్ధి చేయాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటిప్రభాకర్, పెదనాటి వెంకటేశ్వరరావు, వేమూరిసురేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు, కొత్త రాంబాబు,ముంద్రారవి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి ఉపగండ్ల సరోజ, రైతుసంఘం నాయకులు ఉన్నం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దాశరథి కృష్ణమాచార్య జయంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచిన మహా కవితా సారథి దాశరథి కృష్ణమాచార్యులు అని గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేశ్‌గౌడ్ అన్నారు.శనివారం తుంగతుర్తి మండలకేంద్రంలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ ,మండల కార్యదర్శి కటకంవెంకటేశ్వర్లు ,పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు సంతోష్, మండల నాయకులు మల్లెపాక వెంకన్న, చెరుకు పరమేష్, తడకమల రవికుమార్ ,కటకం సూరయ్య గ్రంథాలయ కమిటీ సభ్యులు నాగమల్లు, అఖిల్, ఎల్లయ్య, గోపగాని వెంకన్న ,సుధాకర్, శివ, మహేష్, గ్రంథాలయ సిబ్బంది సోమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికుడిని పరామర్శించిన హరి శంకర్ గౌడ్

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

కల్లుగీత కార్మికుడు యాదయ్య గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాలు కావడంతో ఉప్పల్ లో టీఎక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురం రమేష్ గౌడ్ , సంగు సాయి , సంగు ఉపేందర్ , ఉపేందర్, మహేష్ , ప్రవీణ్, కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషన్ కార్మికులకు యూనియన్ అండగా నిలుస్తుంది

నవతెలంగాణ -రామన్నపేట

ప్రైవేట్ ఎలక్ట్రికల్ రంగంలో పనిచేస్తున్న ఎలక్ట్రీషన్ కార్మికులకు యూనియన్ అండదండగా ఉంటుందని ప్రైవేటు ఎలక్ట్రీషన్ వర్కర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ ఎలక్ట్రీషియన్ ఎండి. మహమ్మద్ అలీ మరణించడంతో శనివారం ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో సీనియర్ ఎలక్ట్రీషన్ వర్కర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, అనారోగ్య కారణముతో మొహమ్మద్ అలీ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి. యూసఫ్, కోశాధికారి ఎండి. జావిద్, గౌరవ అధ్యక్షులు పోనుగోటి లింగారావు, ఎండి జమీరుద్దీన్, ఎలక్ట్రికల్ దుకాణ యజమానులు షైక్ ఖదీర్ పాషా, ఎండి. అబ్దుల్ వహీద్, కల్లూరి నగేష్, ఎండి సోహెల్, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, మోటే బీరప్ప, గుండాల రమేష్, సభ్యులు షేక్ ఫిరోజ్ పాషా, మహమ్మద్ షమీ, బాకూరి శివ, చెరుకు కిరణ్ కుమార్, బొడ్డు లింగస్వామి, ఎం.డి.చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని రేవన్ పల్లి లో ఆసంతృప్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ,నాయకులు పరిశీలించేందుకు వెలుతుంటే చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్ రెడ్డి పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకొని భూదాన్ పోచంపల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ, మండల అధ్యక్షుడు చొక్కా రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురకంటి రంగారెడ్డి, మండల నాయకులు బస్వ లింగం, శ్రీనివాస్, రామకృష్ణ, బస్వయ్యా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మంగమ్మకు నివాళులు

నవతెలంగాణ- వలిగొండ

భవననిర్మాణ కార్మిక సంఘం మండలనాయకులు మైసొల్లా నర్సింహా భార్య భవన నిర్మాణ కార్మికురాలు మంగమ్మ మృతిచెందింది. శనివారం ఆమె భౌతికకాయాన్నిల్లా సహాయకార్యదర్శి తూర్కపల్లి సురేందర్, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు రాధారపు మల్లేశం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వానిడిమాండ్ చేశారు. నివాళులర్పించిన వారిలో బిల్డింగ్ వర్కర్స్ మండలఅధ్యక్షులు. సింగారం వెంకటేష్, చేగురి నాగేష్, మల్గా కుమార్, ఉక్కుర్తి స్వామి, పోలేపాక శంకర్, బీరప్ప, శ్రీను, పల్లెర్ల. రాజు, లక్ష్మయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ మొక్కలు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో ఇన్చార్జి ఎపిఓ వెంకట కిషన్ నర్సరీ మొక్కలను శనివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్ ,టెక్నికల్ అసిస్టెంట్ మానస ,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ వన సేవకురాలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హరితహారం కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య అధ్వర్య లో నిర్వహించారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై మొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్రెండ్స్ క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి చింతకింది కృష్ణ సభ అధ్యక్షత వహించారు. ఈ సభకు హాజరైన మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య మాట్లాడుతూ గతంలో మొక్కలు నాటే కార్యక్రమమే కాకుండా అనేక సామాజిక, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు పూల నాగయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. అనంతరం నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ల ను ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ, డైరెక్టర్లు పత్తి వెంకటేష్,



పాశికంటి శ్రీనివాస్, కుండే సంపత్,పూల శ్రవణ్ కుమార్, విద్య విషయ నిపుణులు గంగదారి శ్రవణ్ కుమార్, జూకంటి ఉప్పలయ్య, శివమల్లు,దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం మెయిన్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని రాస్తారోకో



నవతెలంగాణ -వలిగొండరూరల్

రోడ్డు పై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న నాగారం మెయిన్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపి (ఐ)ఎం ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కల్యూరి రామచందర్ మాట్లాడుతూ నల్గొండ భువనగిరి రహదారికి అనుసంధానం తో పాటు వలిగొండ చౌటుప్పల్ లకు అనుసంధానంగా ఉన్న నాగారం గ్రామంలో రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే స్పందించి గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేయడంతో పాటు, చౌటుప్పల్ మూల మలుపు వద్ద సీసీ రోడ్డును వేయాలని, మూసీ బ్రిడ్జి పై ఏర్పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు గర్దాసు నరసింహ, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, వేముల లక్ష్మయ్య, ఏర్వ వెంకటేశం, నాయకులు ఆలకుంట్ల నరసింహ, గొల్ల దశరథ, స్వామి దాస్, మంగ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌అధికారంలోకి రావడానికి కృషి చేయాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లాముల జంగయ్య యాదవ్ కోరారు. శనివారం భువనగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ కార్యవర్గ సమావేశం స్థానిక దీప్తి హోటల్ లో నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. అనంతరం డీసీసీ కార్యదర్శి కోట పెద్ద స్వామి, బ్లాక్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో , పార్టీ అనుబంధ విభాగాల నియామక ప్రక్రియ చేపట్టాన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్,మండల ఉపాధ్యక్షులు చుక్కా స్వామి, ఓరుగంటి ఆంజనేయులు, సాయిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్,కార్యదర్శులు విఠల్ వెంకటేష్,బొల్లెపల్లి అశోక్,గులాం రసూల్,చిన్నాబత్తిని లుర్ధయ్య,సంయుక్త కార్యదర్శులు ఉడుత ధనకోటి, రవి,పాండు, రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన బాతరాజు చంద్రయ్య రెండు రోజుల క్రితం మృతిచెందాడు. కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ స్నేహితుడు ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కొంతం భాస్కర్‌రెడ్డి సహకారంతో పదివేల రూపాయలను శనివారం బాతరాజు చంద్రయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందుల రాజేశ్, దొనకొండ కృష్ణ, మట్టపల్లి శ్రీశైలం, కొసనం భాస్కర్‌రెడ్డి, దొనకొండ బాలయ్య, పాపయ్య, జంపాల కృష్ణ, సుక్క నర్సింహా, సుర్వి మహేశ్, బొంగు లక్ష్మయ్య, బాతరాజు శ్రీను పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రచార కార్యక్రమం



భువనగిరిరూరల్:భువనగిరి మండలంలోని హన్మాపురం, తాజ్ పూర్, అనంతారం గ్రామాల్లో శనివారం సంచార ప్రదర్శన రథం ద్వారా ఓటు ఆవశ్యకతను వివరిస్తూ ఓటు వేసే పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలాభువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాట్లపై సంచార ప్రదర్శన రథాల ద్వారా విస్తృతస్థాయి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని కాజీపేట గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాసారం శ్రీరాములు,ఎస్సీ సెల్ అధ్యక్షులు బాసారం బాబు వార్డ్ సభ్యులు పల్లెపాటి శ్రీనివాసులు, రాంపల్లి కిషోర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, చాగంటి సత్యనారాయణ ,పల్లెపాటి రాములు, రామిడి శ్రీకాంత్ రెడ్డి, కొడిమాల రామకృష్ణారెడ్డి, రాజు నాయక్, రామిడి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- అడ్డగుడూర్

మండలం పరిధిలోని జానకిపురం గ్రామంలో ఓర్స్ ఎల్లయ్య తండ్రి వీరయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. కుటుంబానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా శనివారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు గొడిశాల సోమరాములు, మండల కోశాధికారి పాల బిందెల వెంకన్న, రైతు కోఆర్డినేటర్ పంజాల నరసయ్య , మండల రైతు కోఆర్డినేట్ మెంబర్ మెతుకు రమేష్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంబటి బుచ్చయ్య , ననుబోతు వెంకన్న, ధడిధ బాబు ,మొర్రి అశోక్, పోలోజు జానా చారి, వడ్లకొండ సుధాకర్ , ప్రథమ పౌరుడు కొప్పుల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందికి నివాళులు

నవతెలంగాణ-ఆలేరురూరల్

కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ మృతిపట్ల మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గాంధీభవన్‌లో శనివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి ,మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -తుర్కపల్లి

తుర్కపల్లి మండలం గొల్లగుడెం గ్రామంలో వల్లేపు వెంకట్ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి రూ.5వేలు, 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్ నాయక్ ,గోల్లగుడెం సర్పంచ్ బింగి మీనపాండ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ల బుసాని వెంకటేష్, మాజీ సర్పంచులు హరి నాయక్, పంగాల కిష్టయ్య ,సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, గందం నాగరాజ్, పనగట్ల సుభాష్, చంద్రబోస్ గౌడ్ పాల్గొన్నారు.



ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్‌గా రాముగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గోద రాహుల్‌గౌడ్ శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన వర్కాల రాముగౌడ్‌ను ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. రాముగౌడ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

లైంగికదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కేతేపల్లి

మనిపూర్‌లో మహిళలపై లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం జిల్లా నాయకులు ఎండి.యూసఫ్ జానీ అన్నారు. శనివారం కేతేపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా యూసఫ్ జానీ మాట్లాడుతూ యావత్ భారత దేశం తలదించుకునేలా ఈ సంఘటన జరిగిందన్నారు. ఇది కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. దీనికి ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, మనిపూర్ ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని మైనార్టీలకు చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలోకి మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సమక్షంలో శనివారం చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చైర్మెన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, మేండే సైదులు, గుండెబోయిన సైదులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, కోనేటి కృష్ణ ఎండీ. జమీరుద్దీన్, బొందయ్య, ఎండీ.శుకూర్, సిలివేరు శేఖర్ దాసరి నరసింహ, వరకాంతం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన్ టౌన్ సీఐగా గంగాని సత్యనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా గంగాని సత్యనారాయణ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన మిర్యాలగూడ రూరల్, తిరుమలగిరి సాగర్, తిప్పర్తి ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సీఐగా ప్రమోషన్ పొంది నల్లగొండ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సీఐ రౌతు గోపి జిల్లా కేంద్రంలో వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ తోడ్పాటును అందించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన సీఐ కి ఎస్సైలు లచ్చిరెడ్డి, సందీప్ రెడ్డి, ఏఎస్ఐ ఎంఎం. రాజు, సిబ్బంది సుమన్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

నవతెలంగాణ-చింతపల్లి

మద్యపానం చేసి వాహనాలు నడపరాదని ఎస్ఐ సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని సాయిబాబా టెంపుల్ సమీపంలో చెక్ పోస్ట్ దగ్గర వాహనదారులను ఆపి మద్యపానాన్ని సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ రూల్స్‌పై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కుంకుడు చెట్టు తండాకు చెందిన రమావత్ లాలు ప్రసాద్ గిరిజన నిరుపేద విద్యార్థి. ఐఐటి చదువులకోసం శనివారం నవతెలంగాణలో ఆపన్న హస్తం కోసం గిరిజన విద్యార్థి ఎదురుచూపు, అనే కథనానికి స్పందించిన దేవరకొండ విజయ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ రమావత్ శంకర్ నాయక్ రూ.20 వేలు విద్యార్థికి పైచదువుల కోసం ఆర్థిక సాయం చేశారు. కుంకుడు చెట్టు తండాకు చెందిన రమావత్ బిక్షనాయక్, కమిలీల కుమారుడు డాక్టర్ శంకర్ నాయక్ దేవరకొండ, హాలియా, పెద్దవూరలో బ్రాంచీలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మాసొంత ఊరు కుంకుడు చెట్టు తండాలో ఐఐటీలో సీట్ సాధించి డబ్బులు లేక పై చదువులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నట్టు నవతెలంగాణలో వచ్చిన కథనం సూశాక బాధ కలిగిందని తెలిపారు. వెంటనే తన వంతుగా ఆర్థిక సాయం అందించాలని, వారి కుటుంబ సభ్యులకు తెలియ పరిచామని దేవరకొండ ఆస్పత్రిలో ఆర్థిక సాయం అందించిడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి పేద విద్యార్థుల ప్రతిభను నవతెలంగాణలో తీసుకరావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రోడ్డు దాటుతున్న వ్యక్తిని వేగంగా దూసుకొచ్చిన మారుతి వ్యాగన్‌ఆర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారు రహదారి పక్కన ఉన్న చెట్టుని ఢీకొనడంతో చెట్టు విరిగాయి. మృతుడి జేబులో దొరికిన ఆధారాలను బట్టి మునుగోడు మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన అనంతుల బాలరాజు అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. కారులో ముందు కూర్చున్న మరొక వ్యక్తికి గాయాలవడంతో పోలీసులు నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సంఘటన స్థలంను పరిశీలించిన బీఎస్పీ నాయకులు

రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో రహదారి పై ప్రయాణిస్తున్న బహుజన సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. రహదారిపై రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రహదారిపై ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట చిట్యాల మండల బీఎస్పీ అధ్యక్షుడు గ్యార శేఖర్, ఇతర నాయకులు ఉన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023-24కు సంబంధించి బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కోసం డ్రాలో ఎంపికైన ఎస్సీ విద్యార్థులు ఈనెల 25న ఒకటవ తరగతి, 26న 5వ తరగతి విద్యార్థులు ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నల్లగొండ సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో హాజరు కావాలని డీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

డబుల్ రోడ్డు నిర్మాణానికి సర్వే షురూ

- తొలగనున్న 20 గ్రామల ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-నాంపల్లి



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చండూరు మండలం బంగారిగడ్డ నుండి నాంపల్లి మీదుగా కొండమల్లేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు అధికారులు గత కొన్ని రోజులుగా సర్వే నిర్వహిస్తున్నారు. రోడ్డు నిర్మాణం కోసం 56 కోట్ల రూపాయలు కేటాయించి ఇప్పటికే జీవో జారీ చేయగా అతి తొందరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడానికి అధికారులు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నాంపల్లి నుండి చండూర్‌కు వెళ్లాలంటే గుంతల రోడ్డు కావటం వలన 18 కిలోమీటర్ల ప్రయాణానికే గంటపైగా పడుతుంది. అటు నాంపల్లి నుండి కొండమల్లేపల్లికి 24 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే వాహనదారులు సుమారు రెండు గంటలు సమయం పడుతుండగా వాహనాల కుదుపులతో నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఉంది. ఈ డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయినట్లయితే నాంపల్లి మండలంలోని సుమారు 20 గ్రామాల ప్రజలకు గుంతల రోడ్డు ప్రయాణం కష్టాలు తప్పుతాయి. అదేవిధంగా చిట్యాల నుండి కొండమల్లేపల్లి వెళ్లే వాహనాలు ప్రస్తుతం నల్లగొండ నుండి వెళ్తూ ఉంటాయి. ఈ రోడ్డు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మునుగోడు, బంగారిగడ్డ, నాంపల్లి, కొండమల్లేపల్లి వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలా వెళ్లడం ద్వారా సుమారు 50 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. చిట్యాల నుండి నాంపల్లి మీదుగా కొండమల్లేపల్లికి వాహనాలు ఎక్కువ పెరగడం వలన రవాణా సౌకర్యం కూడా ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే మాల్ నుండి నాంపల్లి మీదుగా గుర్రంపోడుకు డబల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయి ఉంది. కొండమల్లేపల్లి నుండి నాంపల్లి మీదుగా బంగారిగడ్డ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయినట్లయితే మాల్, కొండమల్లేపల్లి, చండూరు, గుర్రంపోడు ప్రధాన రహదారులకు మధ్యలో ఉన్న నాంపల్లి మండలానికి రవాణా సౌకర్యం పెరిగి అభివృద్ధి వేగంగా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులు తొందరగా చేపట్టి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా జై కృష్ణ

నవతెలంగాణ-త్రిపురారం

నాగార్జునసాగర్ నియోజకవర్గానికి త్రిపురారం మండలంకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనుముల జై క్రిష్ణ నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియామకం చేసినట్టు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ,సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నిహార్ నరాల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అనుముల జై క్రిష్ణ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలు గుర్తించి జిల్లా బాధ్యతను పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎప్పటిలాగే తన వంతుగా కృషి చేస్తానన్నారు.

శాంతిని నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మణిపూర్‌లో జరుగుతున్న హింసను అరికట్టి అక్కడ శాంతి నెలకొల్పేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ రాష్ట్రవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మణిపూర్లో కూకీ వర్గానికి చెందిన స్త్రీలను హింసిస్తున్న వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలన్నారు. సమస్యల పరిష్కారానికై ఈనెల 26న తాసిల్దార్ కార్యాలయం ముందు, ఆగస్టు 21న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోతుగంటి కాశి, సైదమ్మ, గోపి, చంద్రకళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో లెక్చరర్స్‌ను నియమించాలి

నవతెలంగాణ-నాంపల్లి

ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సైకిల్ యాత్ర బృందం శనివారం నాంపల్లి మండలానికి చేరుకుంది. ఈ బృందానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ట శివ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ మురళి కృష్ణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షా, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. నాంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో లెక్చరర్స్‌ని నియమించాలన్నారు. వంట మనుషులు లేక గత పదిరోజులుగా విద్యార్థినులే వంట మనుషులుగా మారడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. డీఈవో, ఎంఈఓ లు తక్షణమే స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్, కోర్ర సైదా నాయక్, కొరె రమేష్, రవిందర్, జగన్ నాయక్, సంపత్, చందు, నవదీప్, శ్రవణ్, రాహుల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా భయపడకుండా ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ పేర్కొంది . శనివారం చింతపల్లి మండల కేంద్రానికి చేరుకొని పలువురు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చింతపల్లి సైకిల్ యాత్ర ప్రారంభం కాగానే స్వాగతం పలికారు పలు విద్యారంగా సమస్యలపై విద్యార్థులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారిని కోరారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దామరచర్ల

సమస్యల సాధన కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరాహార దీక్షలకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చల్ల తేజ మద్దతు తెలిపారు. దామరచర్ల మండల కేంద్రంలో చేపడుతున్న నిరాహార దీక్షలకు శనివారం చల్ల తేజ బృందం మద్దతు తెలిపిన అనంతరం ఆయన కార్మికులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.


కట్టంగూర్ : సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శనివారం సంత కావడంతో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేశారు. వారికి బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని మద్దతు తెలిపి వారితో కలిసి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నాయకులు ఎడ్ల విజయ్, గ్యార శేఖర్, మునుగోటి సత్తయ్య, ఏరు వెంకన్న, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు పొన్న అంజయ్యకత్తుల రామలింగయ్య, ఏకుల యాదమ్మ కాసర్ల స్వప్న, నర్సింగ్ శ్రీను, వెంకన్న, యాదయ్య, మైసయ్య శంకర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను ప్రభుత్వం చర్చల ద్వారా వెంటనే పరిష్కారం చేసి,సమ్మె విరమింప చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు కార్మికులు వంట మార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అలీ భాషా, అనుముల వెంకటేశ్వర్లు, ముత్తయ్య మంగమ్మ రమేష్ సైదులు ,పద్మ ,పంతు, శీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

నకిరేకల్ : మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 6, 19 వార్డులలో మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ మట్టిపల్లి కవిత వీరు, నాయకులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, అమీర్ భాష,సైదులు, శ్రవణ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నల్లగొండ కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 రోజులుగా చికిత్స పొందుతూ గుర్తి లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ సైదులు చెప్పిన వివరాల ప్రకారం మరణించిన వ్యక్తి చెరువుగట్టులో యాచకుడు. బీపీ, షుగర్ ఎక్కువై స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో అంబులెన్స్ సహాయంతో ఈనెల 1వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ చేసుకున్నారు. గత 20 రోజులుగా చికిత్స పొందుతూ మరణించాడు. ఆచూకీ తెలిసినవారు 9441093561 కు ఫోన్ చేసి మృతదేహాన్ని తీసుకువెళ్లాలని కానిస్టేబుల్ సైదులు తెలిపారు.

ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన

నార్కట్‌పల్లి : జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శనివారం స్థానిక కామినేని మెడికల్ కాలేజీ నార్కట్‌పల్లిలో మెడికల్ విద్యార్థులకు జిల్లా జడ్జి ఎం. నాగరాజు అధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక చట్టం, ఇతర చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవీఆర్.తేజో కార్తీక్, సీనియర్ సివిల్ జడ్జి డ్రగ్స్, చట్టం కాస్మెటిక్స్ చట్టం, 1940 , వైద్యపరమైన నిర్లక్ష్యం పై ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్, బి.దీప్తి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రేగ్నేన్సీ ఆక్ట్ 1971, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ- నాటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలెక్షన్) ఆక్ట్ 1994 గురించి వివరించారు. ఆదిరెడ్డి, సి. ఐ ఆఫ్ పోలీస్ నల్లగొండ శృతి మోహంతి, ప్రిన్సిపాల్ కామినేని మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.